యూరియా కోసం రైతన్న అవస్థలు



వరంగల్ జిల్లా రాయపర్తి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద శనివారం యూరియా బస్తాల కోసం రైతులు బారులుతీరారు. మండలంలోని 40 గ్రామ పంచాయతీలకు చెందిన రైతులు ట్రాక్టర్లు, ఆటోలు, బైక్‌లు, ఎడ్లబండ్లతో వందల సంఖ్యలో తరలివచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాశారు. ప్రైవేట్ దుకాణదారులను ఆశ్రయిస్తే బస్తాకు రూ.340 నుంచి రూ.350 వసూలు చేస్తున్నారని, అంతేగాక యూరియా కావాలంటే మరో ఎరువును కొనాల్సిందేనని కొర్రలు పెడుతున్నారని మండిపడుతున్నారు. – రాయపర్తి

పెండింగ్ బిల్లులు అడిగితే..మాజీ సర్పంచ్ అరెస్ట్

పెండింగ్ బిల్లులు చెల్లించాలని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సముద్రాల రమేశ్-వాణి దంపతులు శనివారం కలెక్టరేట్‌లోని ఇన్‌వార్డ్ వద్ద ఆందోళనకు దిగారు. చెల్లించకపోతే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు. ఇప్పటివరకు 50 సార్లు వచ్చి కలెక్టర్, జిల్లా అధికారులను కలిసినా రూ.30 లక్షలు చెల్లించడం లేదన్నారు. పోలీసులు రమేశ్ దంపతులతోపాటు వాణి తల్లిని అదుపులోకి తీసుకొని పెద్దపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. – పెద్దపల్లి, (నమస్తే తెలంగాణ)

ఎమ్మెల్సీ సుభాశ్‌రెడ్డికి కేసీఆర్ శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి శనివారం ఎర్రవెల్లిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్నారు. – హైదరాబాద్, (నమస్తే తెలంగాణ)

హరీశ్ ఆఫీస్‌పై కాంగ్రెస్ దౌర్జన్యం

సిద్దిపేటలో బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జ్

సిద్దిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీనిపై బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలను తొలిగించాలని మున్సిపాలిటీలో, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో బీఆర్ఎస్ నాయకులు బీజేఆర్ చౌరస్తాలో ఆందోళన చేయగా, కాంగ్రెస్ నాయకులు వచ్చి గొడవ చేశారు. ఫ్లెక్సీలను తొలిగించి గొడవ కాకుండా చూడాల్సిన పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి సిద్దిపేట త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు శుక్రవారం అర్ధరాత్రి తరలించారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు రెచ్చిపోయి బీజేఆర్ చౌరస్తా సమీపంలో ఉన్న హరీశ్‌రావు క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. కేసీఆర్, హరీశ్‌రావు ఫ్లెక్సీలను చింపి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న బీఆర్ఎస్ నాయకులకు విషయం తెలిసి పీఎస్ గేట్ ఎదుట ధర్నా చేశారు. కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అయినా కాంగ్రెస్ కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు తరలించలేదు. అర్ధరాత్రి 3గంటలకు బీఆర్ఎస్ నాయకులను సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి క్యాంపు కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వైపు ర్యాలీగా బయలుదేరారు. పాత బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు బైఠాయించగానే పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేశారు. బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలుపుతున్న సమయంలో పోలీసులు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి ఆ దారి గుండా తీసుకెళ్తుండడంతో బీఆర్ఎస్ నాయకులను చూసి కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. దీంతో ప్రతిగా బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు మళ్లీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ జెండా, రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ పెట్టే ప్రయత్నం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత మొదలైంది. కాంగ్రెస్ నాయకులను పోలీస్ స్టేషన్లకు తరలించారు.

మైనంపల్లి హస్తం...?

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి వెనుక మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హస్తం ఉందని చర్చ జరుగుతున్నది. సిద్దిపేటలో రాజకీయపరంగా ఎవరు ఏ పార్టీలో ఉన్నా దాడుల సంస్కృతి లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సిద్దిపేటలో మైనంపల్లి పర్యటన చేస్తూ తన గుండాలతో చిల్లర పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సిద్దిపేట వన్ టౌన్ సీఐకి 20 సార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని, పోలీసులు కాంగ్రెస్‌కు కొమ్ముకాస్తున్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి ఆరోపించారు. క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిపై కలెక్టర్, సీపీని కలిసి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఫిర్యాదు చేశారు.

అడ్డుకోవాల్సిన పోలీసులే రక్షణా?: హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): సిద్దిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై అర్ధరాత్రి కాంగ్రెస్ నాయకులు దాడి చేసి ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం దారుణమని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. దాడిని అడ్డుకోవాల్సిన పోలీసులే దుండగులను రక్షించడం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఎమ్మెల్యే నివాసంపైనే ఇంత దారుణంగా దాడి జరిగిందంటే, ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? ప్రశ్నించారు. డీజీపీ చర్యలు తీసుకోవాలన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం

న్యూస్‌నెట్‌వర్క్, ఆగస్టు 17: అధికార బలంతో కాంగ్రెస్ గూండాలు క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు కన్నెర్ర చేశాయి. సిద్దిపేట పలో, దుబ్బాకలో బస్టాండు వద్ద, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పాత బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

సిద్దిపేటలో ఇరువర్గాలపై కేసు నమోదు

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయంలోకి కాంగ్రెస్ కార్యకర్తలు అత్తు మామ్, మహ్మద్ గౌస్, నవాజ్‌బాబా, మున్నా అక్రమంగా చొరబడి క్యాంప్ ఆఫీస్ ఫ్లెక్సీ బోర్డును చింపివేశారు. హరీశ్‌రావు పీఏ ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ కార్యకర్తలపై పలు సెక్షన్ల కింద సిద్దిపేట వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారని సిద్దిపేట ఏసీపీ మధు తెలిపారు. కాగా.. శనివారం అకారణంగా పలువురు బీఆర్ఎస్ నేతలపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేశారు. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నాయి.

సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద హరీశ్‌రావుకు ఘనస్వాగతం పలుకుతున్న అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు

అసెంబ్లీ టైగర్ హరీశన్న

- సిద్దిపేటలో మిన్నంటిన నినాదాలు
- ఘనస్వాగతం పలికిన కార్యకర్తలు

సిద్దిపేట, ఆగస్టు 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి నేరుగా సిద్దిపేట అధికారిక క్యాంపు కార్యాలయానికి భారీ కాన్వాయ్‌తో ఎమ్మెల్యే హరీశ్‌రావు శనివారం సాయంత్రం చేరుకున్నారు. అప్పటికే అభిమానులు, పార్టీ శ్రేణులతో కోలాహలంగా క్యాంప్ కార్యాలయం మారింది. క్యాంప్ కార్యాలయానికి హరీశ్ రావు చేరుకోగానే బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. హరీశ్‌రావు జిందాబాద్, అసెంబ్లీ టైగర్ హరీషన్న అంటూ,.. సీఎం రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. కార్యకర్తలు హరీశ్‌రావును ఎత్తుకొని అసెంబ్లీ టైగర్ అంటూ గట్టిగా నినదించారు. మహిళా నాయకులు తిలకం దిద్ది స్వాగతం పలికారు. అక్కడి నుంచి సిద్దిపేట ఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పరాకాష్ట

- హరీశ్ ఆఫీస్‌పై కాంగ్రెస్ దాడి పిరికిపందల చర్య: కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆఫీస్‌పై కాంగ్రెస్ గుండాల దాడిని పిరికిపందల చర్యగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. దాడిని తీవ్రంగా ఖండించారు. పదేండ్లుగా రాష్ట్రం రాజకీయ హింసకు దూరంగా ఉన్నదని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ థర్డ్ రేటెడ్ నీచ రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. 'ఒకవైపు రాహుల్ గాంధీ మొహబ్బత్ కా దుకాణ్ అని మాట్లాడుతుంటే ఆయన పార్టీ తెలంగాణలో నఫ్రత్ కా దుకాణ్ అంటూ హింసను ప్రేరేపిస్తున్నది. రాజ్యాంగ పరిరక్షకుడిని అని ప్రకటించుకున్న రాహుల్ గాంధీ చేస్తున్న రాజ్యాంగ విలువల పరిరక్షణ ఇదేనా ? అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

10 వేల కోట్ల ఎస్డీఎఫ్ పనులు రద్దు

- 33 జిల్లాల పనులను రద్దుచేసిన రేవంత్ సర్కారు
- గ్రౌండింగ్ కాని పనులను రద్దుచేసినట్టు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన ఎస్డీఎఫ్ (స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్) పనులు లెక్క తేలింది. 33 జిల్లాల్లో 34,511 పనులను రేవంత్‌రెడ్డి సర్కారు నిలిపివేసింది. దీంతో 2014-15 నుంచి 2023-24 వరకు సుమారు రూ.10 వేల కోట్లకు పైగా విలువైన పనులకు బ్రేక్ పడింది. ప్రజల ఏండ్ల పోరాటం తర్వాత మంజూరైన అనేక పనులు మొదలు కాకముందే కాలగర్భంలో కలిసిపోయినట్టయింది. అనుమతులు లభించినా పనులు మొదలుకాలేదనే సాకుతో ప్రభుత్వం వాటిని రద్దుచేసింది. మొదలైన కొన్ని అభివృద్ధి పనులకూ సర్కారు మంగళం పలికింది. ఇప్పటికే ప్రారంభమైన పనులను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగించొద్దని ఆదేశాలిచ్చింది. వీటితోపాటు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు సైతం మెజార్టీ బిల్లుల చెల్లింపులు నిలిపివేసింది. ఎస్డీఎఫ్ నిధులతో చేపట్టిన పనులు, పథకాల్లో ప్రారంభం కాని పనులను పూర్తిగా రద్దు చేశారు. తద్వారా వేలాది పనులు ప్రారంభం కాకముందే రద్దయ్యాయి. ఒక్క పంచాయతీరాజ్ శాఖలోనే 2,800 పనులు మంజూరైనా ప్రారంభం కాలేదని అధికారవర్గాలు చెప్తున్నాయి. వీటి విలువ రూ.2,100 కోట్ల వరకు ఉంటుందని తెలిసింది. మున్సిపల్, రోడ్లు, భవనాలు, నీటిపారుదల తదితర శాఖలపరిధిలో చేపట్టిన వేలాది పనులను ప్రభుత్వం రద్దుచేసింది. ఫలితంగా మంచిర్యాల జిల్లాలో 2,205, మెదక్ జిల్లాలో 2,145, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,094 అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. 33 జిల్లాల్లో 34,511 పనులకు రేవంత్ సర్కార్ అడ్డుకట్ట వేసింది.

అసెంబ్లీలో ప్రశ్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

'గత ప్రభుత్వం వివిధ శాఖలవారీగా ఎస్డీఎఫ్ కింద చేపట్టిన అభివృద్ధి పనులను ఈ ప్రభుత్వం రద్దు చేసిందా? అత్యవసర పనులనూ రద్దుచేశారా? జిల్లాలవారీగా, శాఖలవారీగా రద్దుచేసిన పనుల వివరాలను ఇవ్వండి' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కమలాకర్, కృష్ణమోహన్‌రెడ్డి, గోపీనాథ్ ఇటీవలే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి తాజాగా ఆర్థికశాఖలోని ఫైనాన్స్, ప్లానింగ్ విభాగం సమాధానం ఇచ్చింది. 2014-15 నుంచి 2023-24 వరకు ఎస్డీఎఫ్ కింద చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులను మాత్రమే రద్దు చేసినట్టు తెలిపింది. పనులకు అనుమతులు లభించినా ప్రారంభించకపోవడంతో నిలిపివేసినట్టు ప్రకటించింది. ఏమైనా అత్యవసరమైన పనులు కూడా రద్దయినట్టు ఆయా జిల్లాల యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొస్తే వాటిని పరిశీలించి నిధులు కేటాయించే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది.

జిల్లాలు	రద్దయిన పనులు	జిల్లాలు	రద్దయిన పనులు
ఆదిలాబాద్	-5	ములుగు	-6
భద్రాద్రి కొత్తగూడెం	-2,094	నాగర్‌కర్నూల్	-1,927
హనుమకొండ	-391	నల్లగొండ	-434
హైదరాబాద్	-19	నారాయణపేట	-236
జగిత్యాల	-818	నిర్మల్	-1,804
జనగామ	-304	నిజామాబాద్	-1,258
జయశంకర్ భూపాలపల్లి	-20	పెద్దపల్లి	-525
జోగులాంబ గద్వాల	-773	రాజన్న సిరిసిల్ల	-192
కామారెడ్డి	-1,087	రంగారెడ్డి	-1,549
కరీంనగర్	-1,939	సంగారెడ్డి	-1,065
ఖమ్మం	-4,299	సిద్దిపేట	-189
కుమ్రంభీం ఆసిఫాబాద్	-1,612	సూర్యాపేట	-1,351
మహబూబాబాద్	-1,380	వికారాబాద్	-1,873
మహబూబ్‌నగర్	-436	వనపర్తి	-476
మంచిర్యాల	-2,205	వరంగల్	-1,558
మెదక్	-2,145	యాదాద్రి భువనగిరి	-400
మేడ్చల్ మల్కాజిగిరి	-141	మొత్తం	-34,511

వైద్యారోగ్యశాఖలో ఇన్‌చార్జీ పాలన రద్దు

3 హెచ్‌వోడీ పోస్టులు మంజూరు

హైదరాబాద్, ఆగస్టు17 (నమస్తే తెలంగాణ): వైద్యారోగ్య శాఖలో ఇన్‌చార్జుల పాలన వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. 3 హెచ్‌వోడీ పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత వైద్యారోగ్యశాఖలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, వైద్య విధాన పరిషత్ కమిషనర్, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ పోస్టులను మంజూరు చేయలేదు. ఇన్‌చార్జి అధికారులను కొనసాగిస్తూ వచ్చారు.

బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జిగా అభయ్‌పాటిల్!

హైదరాబాద్, ఆగస్టు17(నమస్తే తెలంగాణ): బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా అభయ్ పాటిల్ వైపే బీజేపీ అధిష్టానం మొగ్గుచూపుతున్నట్టు సమాచారం. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా తరుణ్ చుగ్ కొనసాగారు. అయితే పార్లమెంట్ ఎన్నికలకు తెలంగాణ ఇన్‌చార్జిగా అభయ్‌పాటిల్‌ను నియమించింది. ఆయన సారథ్యంలో బీజేపీ 8ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో తరుణ్ చుగ్ స్థానంలో అభయ్ కుమార్ పాటిల్‌నే బీజేపీ ఇన్‌చార్జిగా కొనసాగించాలని నిర్ణయించినట్టు తెలిసింది.

ఆర్టీసీ హామీలు అమలుచేయాలి

- ఆర్టీసీ జేఏసీ నేతల వినతి

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలతోపాటు దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ నేతలు 31 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని శనివారం డిప్యూటీ సీఎం భట్టి, రవాణా శాఖ మంత్రి పొన్నం, లేబర్ కమిషనర్‌కు అందజేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, సంస్థలో ట్రేడ్ యూనియన్ల పునరుద్ధరణ, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాల అమలు, వేతన సవరణ వంటి డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. ఆ 31 డిమాండ్లలో 6 డిమాండ్లను వారంలోగా అమలు చేస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న, వైస్ చైర్మన్ థామస్‌రెడ్డి, కన్వీనర్ మౌలానా, కో కన్వీనర్లు యాదయ్య, సురేశ్, యాదగిరి పాల్గొన్నారు.

'ఓవర్సీస్'కు ఆన్‌లైన్ దరఖాస్తులు

అక్టోబర్ 13 వరకు గడువు

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థులకు ఆర్థిక సాయం కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్టు శనివారం ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రకటన జారీచేశారు. అక్టోబర్ 13వరకు గడువు ఉన్నట్టు పేర్కొన్నారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షల కంటే ఎక్కువగా ఉండవద్దని సూచించారు. యూఎస్ఏ, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, యూకే, సింగపూర్, జపాన్, దక్షిణకొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో ఉన్నత విద్య అభ్యసించవచ్చని, అందుకు రూ.20 లక్షలు ఆర్థికసాయం అందజేస్తామని పేర్కొన్నారు. కుటుంబం నుంచి ఒక్కరు మాత్రమే అర్హులని వెల్లడించారు. గ్రాడ్యుయేషన్‌లో 60 శాతం మార్కులు సాధించడంతోపాటు జీఆర్ఈ/జీమ్యాట్, ఇంగ్లిష్ ప్రావీణ్యత పరీక్షలో అర్హత స్కోర్ ఉండాలని నోటిఫికేషన్‌లో తెలిపారు. అర్హులు https://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గపోరు

- మంత్రి జూపల్లి కాన్వాయ్‌ను అడ్డుకున్న సరిత అనుచరులు
- సరిత ఇంటికి జూపల్లి
- సీఎం వద్దకు గద్వాల పంచాయితీ

గద్వాల జిల్లా కేంద్రంలో మంత్రి జూపల్లి కాన్వాయ్‌ను అడ్డుకుంటున్న సరిత వర్గీయులు

గద్వాల/గట్టు/గద్వాల అర్బన్, ఆగస్టు 17: గద్వాల నియోజకవర్గంలోని కాంగ్రెస్‌లో వర్గపోరు భగ్గుమన్నది. శనివారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జూరాల, నెట్టెంపాడ్, ర్యాలంపాడ్, గట్టు ఎత్తిపోతల పనులను పరిశీలించడానికి ప్రభుత్వ సలహాదారుడు ఆదిత్యనాథ్‌తో కలిసి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఈ విషయమై స్థానిక కాంగ్రెస్ నాయకురాలు సరితకు సమాచారం లేకపోవడంతో.. ఆమె వర్గీయులు ఈదమ్మ గుడి, చింతలపేట కాలనీ సమీపంలో రోడ్డుపైకి వచ్చి మంత్రి కారును అడ్డుకున్నారు. పోలీసులు ఆందోళనకారులను వెళ్లగొట్టడానికి ప్రయత్నించినా వినలేదు. ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకొని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులు రాళ్లు రువ్వగా మంత్రి కాన్వాయ్‌పై పడ్డాయి. కాన్వాయ్ దిగిన కృష్ణమోహన్‌రెడ్డి తన ఇంటికి వెళ్లిపోయారు. చేసేది లేక మంత్రి ఒక్కరే సరిత ఇంటికి చేరుకోవడంతో ఆందోళన సద్దుమణిగింది. ఎమ్మెల్యే పార్టీలో చేరడానికి తాము వ్యతిరేకం కాదని, కాంగ్రెస్ కండువా కప్పుకొని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాలని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని సీఎం వద్దకు తీసుకెళ్తానని మంత్రి హామీ ఇవ్వడంతో మంత్రితో కలిసి సరిత ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్లారు. జూపల్లితో సమావేశమైన అనంతరం సరిత కార్యకర్తలతో మాట్లాడారు. ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్యాయం చేయరన్న నమ్మకం తనకు ఉన్నదని చెప్పారు. 'మనకు ఓట్లు వేసిన వాళ్లకు అన్యాయం జరగొద్దని నోరు మూసుకొని కూర్చున్నా.. ఈ మౌనం మీకు అన్యాయం జరగనంత వరకే ఉంటుంది. ఒక వేళ మీకు అన్యాయం జరిగితే నేను నోరు విప్పుతా. ఎమ్మెల్యే పార్టీలో చేరడాన్ని మనం వ్యతిరేకించొద్దు అంటూ సరిత కార్యకర్తలకు సూచించారు. మంత్రి కాన్వాయ్‌ను ఎమ్మెల్యే బండ్ల, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత వాహనాలు అనుసరించాయి. ఎమ్మెల్యే కాన్వాయ్‌లోని ఓ వాహనం వెనుక సరిత అనుచరుల వెహికిల్ ఉండగా.. ఓవర్‌టేక్ చేసేందుకు దారి ఇవ్వలేదని ఒకరు ఎమ్మెల్యే కాన్వాయ్‌ను అడ్డగించాడు. కారుపై దాడి చేయగా.. వాహనం అద్దం ధ్వంసమైంది. గద్వాల లోని క్యాంప్ కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొందరు రౌడీమూకలు మంత్రి పర్యటనను అడ్డుకోవడం బాధాకరమని విమర్శించారు. గద్వాల అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తుండగా కొందరు స్వార్థ రాజకీయం కోసం ఆటంకాలు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి : 29 Yrs, 5.8", B.Tech, (IIT), Sr. SWE Engg-60L PA గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★రెడ్డి:31Yrs, 5'9' B.Tech, MS, SWE USA, I-140, 150 KPA, 15 Cr Property, గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599
★రెడ్డి : 28Yrs, 5.10", MBBS, MD, Doctor 3L PM, 30 Cr. Property గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999
★రెడ్డి : 32Yrs, 5.10", B.Tech, MS, Australia Team Leader, 60L PA, 20 Cr. Property గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229
★రెడ్డి : 33Yrs, 6ft", B.Tech (Bitspilani) MS USA, SWE, 400K PA, Green Card, 20Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777
★రెడ్డి : 29Yrs, 5'9', CA Charted Accountent, 1.50 LPA గల Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9010051444
★రెడ్డి: 32Yrs, 6ft, B.Tech, Sr. Software, Hyderabad, 25 LPA గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599
★రెడ్డి : 30Yrs, 6ft, B.Tech MS (USA) & Own Business, Hyd, 100Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888
★రెడ్డి : 29Yrs, 5'10", MS, Ph.d, USA, Software 150 KPA, 70 Crores Property గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777
★రెడ్డి: 30Yrs, 5'9', B.Tech Software, Hyderabad, 2L PM గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను
★రెడ్డి: 30 Yrs, 5.7", B.Tech, MS, USA, Data Processing Engg-200 K PA, 50 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి: 27 Yrs, 5.6", MBBS, House Surgeon Hyd, 30 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి: 30 Yrs, 5.7", B.Tech, Software, Hyderabad, 30 LPA గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి: 28 Yrs, 5.4", B.Tech, MS, Software USA, 200 KPA, 10Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి: 34 Yrs, 5'5", M.Tech, Data Engg. 22L PA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444
★రెడ్డి: 26 Yrs, 5'6", MS- Australia, Engg, 100 KPA గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి: 25 Yrs, 5'4", B.Tech, MS, SWE, 80 KPA, 4 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి: 26 Yrs, 5'4", B.Tech. Automation Engg, 14L PA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి (2nd Match): 36 Yrs, 5'4", MS, USA SWE 100K PA - Green Card గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి (2nd Match): 35Yrs, 5'6", BDS, Research Analyst, 80,000/- PM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

వధువు కావలెను
★కుల పట్టింపు లేదు 2వ పెళ్లి ఆర్య వైశ్య Direct 39 సంవత్సరాల వరుడికి తగిన వధువు కావలెను. Contact: 7569735421.

వరుడు కావలెను
★ఆర్య వైశ్య: 21y&23y&25y&26y&28y&30y&32y&34y &35y&36y&38y&39y&40y&42y&43y&45y&46y&48y & 50y &52y&53y&55y&57y&59y/జి. సుప్రజా గుప్తా "మా సేవ"(Since1998): PH/WA:9291503949.